సాక్షి
ఏలూరు

గురువారం । 29 । ఫిబ్రవరి । 2024



శ్రీవారి శోభ పెంచేలా అభివృద్ధి

ద్వారకాతిరుమలలో శ్రీవారి శోభను మరింత పెంచేలా మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టినట్లు దేవదాయ శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ చెప్పారు. 8లో ▸



గోడ కూలి చిన్నారి మృతి

తణుకులో శిథిలావస్థలో ఉన్న గోడ కూలి ఇరగవరం మండలం పేకేరు గ్రామానికి చెందిన ఐదేళ్ల చిన్నారి మృతి చెందింది. 8లో ▸



పట్టిసంలో ఏర్పాట్లపై సమీక్ష

పట్టిసంలో మహాశివరాత్రి ఉత్సవాలకు వచ్చే భక్తులకు అధికార యంత్రాంగం పక్కా ఏర్పాట్లు చేయాలని జేసీ లావణ్యవేణి అధికారులను ఆదేశించారు. 8లో ▸

ముఖ్యమంత్రికి ఘన స్వాగతం

భీమవరం: భీమవరంలో వివాహ వేడుకకు హాజరయ్యేందుకు బుధవారం కాళ్ల మండలం పెద అమిరంలోని హెలీప్యాడ్‌కు చేరుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘనస్వాగతం పలికారు. మధ్యాహ్నం 3.42 గంటలకు హెలీప్యాడ్ నుంచి రోడ్డు మార్గంలో రాధాకృష్ణ కన్వెన్షన్‌కు సీఎం జగన్ చేరుకున్నారు. వైఎస్సార్ సీపీ నేత గుణ్ణం నాగబాబు కుమారుడు మణికంఠ వెంకట సుబ్బారావు (సుభాష్)–విజయదీప్తి దంపతులను సీఎం జగన్ ఆశీర్వదించారు.



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ, శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు, మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు, విప్ గ్రంధి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు చెరుకువాడ శ్రీరంగనాథరాజు, తలారి వెంకట్రావు, పుప్పాల వాసుబాబు, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్, ఎంపీ అభ్యర్థిని గూడూరి ఉమాబాల, డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు, పాలకొల్లు ఇన్‌చార్జి గుడాల గోపీ, కలెక్టర్ సుమిత్‌కుమార్ గాంధీ, ఐజీ అశోక్‌కుమార్, ఎస్పీ అజిత

సకల సౌకర్యాలతో వైద్య సేవలు

- మరింత ఆధునికంగా నూజివీడు ఏరియా ఆస్పత్రి
- రూ.25 కోట్లతో నూతన భవన నిర్మాణం పూర్తి
- నేడు ప్రారంభించనున్న మంత్రి పినిపే విశ్వరూప్



నూజివీడు ఏరియా ఆసుపత్రిలో నూతనంగా నిర్మించిన భవనం



నూతన భవనంలో ఏర్పాటైన ఐసీయూ విభాగం



వార్డుల కోసం నిర్మించిన విశాలమైన గదులు

నూజివీడు: రెవెన్యూ డివిజన్ కేంద్రమైన నూజివీడు సిగలో మరో ఆభరణం చేరనుంది. ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు కృషితో ఏరియా ఆసుపత్రిలో రూ.25 కోట్లతో నిర్మించిన 200 పడకల సామర్థ్యం కలిగిన జీ+3 భవనాన్ని గురువారం ఏలూరు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పినిపే విశ్వరూప్ ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్, వైఎస్సార్‌సీపీ ఏలూరు జిల్లా అధ్యక్షులు ఆళ్ల నాని, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొననున్నారు. జిల్లాలో ఎక్కడా లేని విధంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సకల హంగులతో, సమస్త సదుపాయాలతో భవనాన్ని నిర్మించింది. దీంతో ఏరియా ఆసుపత్రి సేవలు ఇక నుంచి మరింత విస్తృతం కానున్నాయి. నూజివీడు నియోజకవర్గంతో పాటు ఎన్టీఆర్ జిల్లాలోని మైలవరం, తిరువూరు నియోజకవర్గానికి చెందిన ప్రజలకు ఇప్పటి వరకు ఈ ఆసుపత్రిలో వైద్య సేవలు అందుతున్నాయి. ఇక నుంచి మరింత మెరుగైన సేవలు అందుబాటులోకి రానున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ముందుగా రూ.21 కోట్లు మంజూరు చేయగా, ఆ నిధులు చాలక కొంత మేరకు పనులు పెండింగ్‌లో ఉండిపోయాయి. దీంతో ఎమ్మెల్యే మేకా ప్రతాప్ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి సమస్యను తీసుకెళ్లి నాబార్డు నుంచి మరో రూ.4 కోట్లు మంజూరయ్యేలా చేశారు.

ఎన్నోన్నో సదుపాయాలు : నూతన భవనంలో ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎన్నో సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి. ప్రతి స్పెషలిస్టు వైద్యుడికి ఓపీ రూమ్‌లు, నూతన వసతులతో కూడి ఎక్స్‌రే గదులు, ల్యాబరేటరీ గదులు, ఎక్కువ వైశాల్యం కలిగిన 10 వార్డులు, మూడు ఇంటెన్సివ్ కేర్ యూనిట్లు (ఐసీయూ), అధునాతన సదుపాయాలతో కూడిన ఐదు ఆపరేషన్ థియేటర్లు, నర్సింగ్ సిబ్బందికి, వైద్యులకు ప్రత్యేక గదులు కలిపి ఈ భవనంలో మొత్తం 150 గదులు, రోగులు, వైద్యులు, వైద్య సిబ్బంది అవసరార్థం 190 వాష్‌రూమ్‌లు, రెండు లిఫ్టులు ఈ భవనంలో ఏర్పాటు చేశారు. అంతేగాకుండా పవర్ హౌస్, ఆధునిక మార్చురీ గది, బయోమెడికల్ వేస్టేజీ రూమ్‌లతో పాటు సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (ఎస్‌టీపీ)ను సైతం నిర్మించారు. పవర్ హౌస్‌ను అనుసంధానిస్తూ ప్రతి ఫ్లోర్‌లో పవర్ రూమ్‌లను ఏర్పాటు చేశారు. ఈ భవనాన్ని మొత్తం 85 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించారు.

అందుబాటులోకి 300 బెడ్‌లు

పాత బిల్డింగ్‌లో 100 బెడ్‌లు, నూతన భవనంలో 200 బెడ్‌లు కలిపి ఇక నుంచి 300 బెడ్‌లు రోగులకు అందుబాటులోకి రానున్నాయి. దీంతో నూజివీడు ఏరియా ఆసుపత్రిని జిల్లా ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేసేందుకు అవసరమైన సదుపాయాలన్నీ సమకూరినట్లవుతుంది. ప్రస్తుతం ఆసుపత్రిలో 23 మంది వైద్యులు అందుబాటులో ఉండటంతో వీరి సేవలు రోగులకు పూర్తి స్థాయిలో ఉపయోగపడనున్నాయి. గత ముప్పై ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో కార్పొరేట్ స్థాయి ఆసుపత్రిని మించి ఆధునిక వసతులతో ఏరియా ఆసుపత్రి నూతన భవనాన్ని తీర్చిదిద్దారు. రాష్ట్ర ప్రభుత్వం ఆసుపత్రిని పెద్ద ఎత్తున అభివృద్ధి చేయడంపై నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కార్పొరేట్‌కు దీటుగా..



వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత ఏరియా ఆసుపత్రిలో రూ.25 కోట్ల వ్యయంతో కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా నూతన భవనాన్ని నిర్మించాం. దీంతో నూజివీడుతో పాటు చుట్టుపక్కల దాదాపు 15 మండలాల ప్రజలకు మరిన్ని ఆధునిక వైద్యసేవలు అందుబాటులోకి వస్తాయి. ప్రజల కోసం, ప్రజల సంక్షేమం, ఆరోగ్యం కోసం నిరంతరం పనిచేస్తున్నాం.
– మేకా వెంకట ప్రతాప్ అప్పారావు, ఎమ్మెల్యే, నూజివీడు

టెన్త్ పరీక్షలను పక్కాగా నిర్వహించాలి



అధికారులకు శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఈఓ ఎస్.అబ్రహం

ఏలూరు (టూటౌన్): జిల్లాలో మార్చి 18 నుంచి ప్రారంభమయ్యే పదో తరగతి పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పనిచేయాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.అబ్రహం కోరారు. ఎస్ఎస్‌సీ/ఓఎస్ఎస్‌సీ/ఒకేషనల్ పబ్లిక్ పరీక్షలకు ఎస్ఎస్‌సీ/ఇంటర్మీడియేట్ (ఓపెన్ స్కూల్స్) సంబంధించిన పరీక్షా కేంద్రాల్లో నియమించబడిన చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్టమెంటల్ ఆఫీసర్లు, అడిషనల్ డిపార్టుమెంటల్ ఆఫీసర్లు, కస్టోడియన్లకు స్థానిక సీఆర్ఆర్ కళాశాలలో బుధవారం నిర్వహించిన ఒక రోజు శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పరీక్షల నిర్వహణ, నియమ నిబంధనలను విపులంగా తెలియజేశారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఏలూరు జిల్లా పరీక్షల పరిశీలకులు ఆర్.నరసింహారావు, సంచాలకులు ఏపీఆర్ఈఐ సొసైటీ, గుంటూరు, డీఈఓ ఎస్.అబ్రహం పరీక్షలకు సంబంధించి పలు సూచనలు జారీ చేశారు. సమగ్రశిక్షా అడిషనల్ ప్రాజెక్టు కో–ఆర్డినేటర్ బి.సోమశేఖరరావు, ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ ఎల్.శ్రీకాంత్, ఉప విద్యాశాఖాధికారులు, మండల విద్యాశాఖాధికారులు, జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

వైఎస్సార్ రైతు భరోసాతో ఆర్థిక చేయూత

- కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్
- రైతులకు వైఎస్సార్ రైతు భరోసా, వడ్డీ రాయితీ చెక్కుల అందజేత



రైతులకు చెక్కును అందిస్తున్న కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్

ఏలూరు (మెట్రో): జిల్లాలో పీఎం కిసాన్ – వైఎస్ఆర్ రైతు భరోసా కింద ఐదో ఏడాది మూడో విడతగా జిల్లాలో 2,04,642 మంది రైతుల ఖాతాలకు రూ.41.30 కోట్లు ఆర్థిక సహాయం అందించడంతో పాటు వైఎస్సార్ సున్నా వడ్డీ రాయితీ కింద 36,965 మంది రైతులకు రూ.8.16 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం జమ చేసిందని కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ చెప్పారు. కలెక్టరేట్‌లో బుధవారం రైతులకు పీఎం కిసాన్–వైఎస్సార్ రైతు భరోసా, సున్నా వడ్డీ రాయితీ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు అన్ని విధాలా భరోసాగా నిలిచేలా పంట నష్టాలకు చెందిన ఇన్‌పుట్ సబ్సిడీ సొమ్మును ఏ సీజన్‌లో పంట నష్టపోతే ఆ సీజన్‌లోనే అందచేయడం ద్వారా తదుపరి పంటకు పెట్టుబడి పెట్టడానికి రైతుకు ఆర్థికంగా ఉపయోగపడుతోందన్నారు. ఏలూరు జిల్లాలో ఇప్పటివరకు పెట్టుబడి సాయం కింద 2,08,073 మంది రైతులకు రూ.1,234 కోట్లు అందించినట్లు చెప్పారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వెజ్జు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రైతు సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం రైతుకు విత్తనం నుంచి విక్రయం వరకు ఆర్థికంగా భరోసా అందిస్తోందన్నారు. ఐదో ఏడాది వైఎస్సార్ రైతు భరోసా–పీఎం కిసాన్ మూడో విడత కింద 1,90,185 మంది రైతులకు రూ.38.03 కోట్లు, ఆర్వోఎఫ్ఆర్ రైతులు 1,453 మందికి రూ.29 లక్షలు, కౌలు రైతులు 13,004 మందికి రూ.2.98 కోట్లు వెరశి 2,04,642 మంది రైతులకు రూ.41.30 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం అందించిందన్నారు. తొలుత వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుంచి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతులకు ఆర్థిక సహాయాన్ని వర్చువల్ ద్వారా రైతు బ్యాంక్ ఖాతాలకు జమ చేసే కార్యక్రమాన్ని కలెక్టర్ రైతులతో కలిసి వీక్షించారు. జిల్లా వ్యవసాయశాఖ అధికారి షేక్ హబీబ్ భాషా, పలువురు రైతులు, అధికారులు పాల్గొన్నారు.

హైస్కూల్ ఉపాధ్యాయుడి సస్పెన్షన్

- విద్యార్థినులతో అసభ్య ప్రవర్తనే కారణం
- జంగారెడ్డిగూడెంలో తల్లిదండ్రుల ఆందోళన
- విచారణ చేసిన ఎంఈఓ, ఎస్సై



జంగారెడ్డిగూడెం జెడ్పీ హైస్కూల్‌లో విచారణ చేస్తున్న ఎంఈవో రాముడు, ఎస్సై జ్యోతిబాస్

జంగారెడ్డిగూడెం: విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తించిన జంగారెడ్డిగూడెం హైస్కూల్ స్కాట్ ఉపాధ్యాయుడు ఎం.శ్రీహరిబాబును ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. బాలికల తల్లిదండ్రుల ఫిర్యాదుల మేరకు జంగారెడ్డిగూడెం పోలీసులు ఉపాధ్యాయుడిపై పోక్సో కేసు నమోదు చేశారు. వివరాలిలా ఉన్నాయి. స్కూల్ అసిస్టెంట్, స్కాట్ ఉపాధ్యాయుడు ఎం.శ్రీహరిబాబు తనకు సంబంధం లేని 9, 10 తరగతుల విద్యార్థినులతో గతంలో అసభ్యకరంగా ప్రవర్తించాడు. మంగళవారం కూడా అలాగే ప్రవర్తించడంతో పదో తరగతి విద్యార్థినులు హెచ్ఎం లోవకుమారికి ఫిర్యాదు చేశారు. అంతేకాక ఇంటికి వెళ్లి విద్యార్థినిలు తల్లిదండ్రులకు చెప్పడంతో బుధవారం వారు హైస్కూల్‌కు వచ్చి ఆందోళనకు దిగి ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న ఎంఈవో బి.రాముడు, ఎస్సై జి.జ్యోతిబాస్, జెడ్పీటీసీ సభ్యుడు పోల్నాటి బాబ్జి హైస్కూల్‌కు చేరుకున్నారు. ఎంఈవో రాముడు విద్యార్థినుల నుంచి వివరాలు సేకరించి నివేదికను డీఈఓకు పంపారు.

డీఈఓ ఉత్తర్వులు జారీ

ఏలూరు (టూటౌన్): జంగారెడ్డిగూడెం జిల్లా పరిషత్ హైస్కూలులో భౌతికశాస్త్రం ఉపాధ్యాయుడు ఎం.శ్రీహరిబాబును సస్పెండ్ చేస్తూ జిల్లా విద్యాశాఖాధికారి ఎం.అబ్రహం బుధవారం ఆదేశాలు జారీ చేశారు. పాఠశాలలో విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తించడంతో సదరు ఉపాధ్యాయుడ్ని విధుల నుంచి సస్పెండ్ చేసినట్లు డీఈఓ తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఎన్నికల ప్రచారాల్లో బాలలను వాడొద్దు

రాజకీయ పార్టీల నేతల సమావేశంలో డీఆర్వో పుష్పవాణి



మాట్లాడుతున్న డీఆర్వో డి.పుష్పవాణి

ఏలూరు (మెట్రో): రానున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సమావేశాలు, ప్రచారం, ర్యాలీలు, తదితర ఏ రూపంలో కూడా బాలలను భాగస్వామ్యం చేయవద్దని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాలు జారీ చేశారని డీఆర్వో డి.పుష్పవాణి చెప్పారు. బుధవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో ఓటర్ల జాబితా ప్రచురణ, పోలింగ్ స్టేషన్‌లలో మౌలిక సదుపాయలు, పోలింగ్ శాతం పెంపు వంటి అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఫారం–7 కింద అందిన దరఖాస్తులను జిల్లా స్థాయి కమిటీ వాటిని క్షుణంగా పరిశీలించిందన్నారు. ఈ మేరకు జిల్లా ప్రధాన ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అనుమతితో ఫారం–7 కింద 1,595 తొలగింపులకు, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి 6,066 తొలగింపులకు అనుమతించారన్నారు. ఫారం–ఎను సీఈఓకు, ఫారం–ఎ, బీలను రిటర్నింగ్ అధికారులకు అందించాల్సిన బాధ్యత సంబంధిత పార్టీ లేదా అభ్యర్థులపై ఉందన్నారు. ఫారం–ఏ, బీ రెండూ సంబంధిత ఆర్వోలకు సమర్పిస్తేనే వారిని రాజకీయ పార్టీ అభ్యర్థులుగా పరిగణిస్తారని వివరించారు. జిల్లాలో ఇప్పటివరకు 16,24,939 మంది ఓటర్లు ఉన్నారన్నారు. గత నెల 6 నుంచి ఈ నెల 28 వరకు వచ్చిన దరఖాస్తుల్లో ఇప్పటివరకు ఫారం–6 కింద 1,224, ఫారం–7 కింద 1,777, ఫారం–8 కింద 861 దరఖాస్తులను పరిష్కరించామని, మరో 3,862 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని ఆమె వివరించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు దేవరపల్లి రత్నబాబు (బీఎస్పీ), నెరుసు నెలరాజు (బీజేపీ), పి.ఆదిశేషు (సీపీఎం), ఎస్వీ ప్రసాద్ (కాంగ్రెస్), ఎస్.అచ్యుతబాబు (టీడీపీ), కలెక్టరేట్ ఏఓ కె.కాశీవిశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి టీడీపీ కార్యకర్తలు



ఎమ్మెల్యే మేకా ప్రతాప్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన గుడిపాడు టీడీపీ కార్యకర్తలు

నూజివీడు: వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు చంద్రబాబును ఓడించడం ఖాయమని ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. ముసునూరు మండలం గుళ్లపూడి పంచాయతీలోని గుడిపాడుకు చెందిన 20 కుటుంబాలు మంగళవారం రాత్రి ఎమ్మెల్యే మేకా ప్రతాప్ అప్పారావు సమక్షంలో టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరారు. వీరందరికి ఎమ్మెల్యే మేకా ప్రతాప్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పేదల ప్రభుత్వమన్నారు. పేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అహర్నిశలూ కృషి చేస్తున్నారన్నారు. చంద్రబాబును నమ్మితే రాష్ట్రం చీకటి రాష్ట్రం అవుతుందన్నారు. రాష్ట్ర ప్రజలు చంద్రబాబును 2014లో గెలిపించినందుకే ఆంధ్రప్రదేశ్‌ను నాశనం చేశారని, రాజధాని పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలోని చెరువుల్లో ఉన్న మట్టి, వాగులు, నదుల్లో ఉన్న ఇసుకను దోచుకున్నారన్నారు. అభివృద్ధి చేయకుండా, పరిశ్రమలు తీసుకురాకుండా గ్రాఫిక్స్‌తో కాలం గడుపుతూ రాష్ట్ర సంపద దోచుకున్నారన్నారు. ఎన్నికలు దగ్గరకు వచ్చేసరికి చంద్రబాబు ప్రజలపై మొసలికన్నీరు కారుస్తున్నారని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒకవైపు పేదల సంక్షేమాన్ని, మరోవైపు అభివృద్ధిని రెండు కళ్లుగా భావించి పరిపాలన చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో 18 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేసిన ఘనత సీఎం జగన్‌దేనన్నారు. అంతేగాకుండా నాలుగు ఓడరేవులను నిర్మిస్తున్నారన్నారన్నారు. ప్రజలు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని గమనించాలన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు మళ్లీ వైఎస్సార్‌సీపీని గెలిపించి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు వరికూటి ప్రతాప్, రాముడు, నాయకులు శ్రీనివాసరావు, వేముల సురేష్, కొల్లి సాంబశివరావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

న్యూస్‌రీల్

ఉద్యాన పంటల అభివృద్ధికి ప్రోత్సాహం



వీసీ టు విలేజ్ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో వీసీ జానకీరామ్ తదితరులు

తాడేపల్లిగూడెం: ఉద్యాన పంటల మోడల్ గ్రామాల అభివృద్ధికి డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం చేపట్టిన మన గ్రామం – మన విశ్వవిద్యాలయం కార్యక్రమంపై ప్రచురించిన పుస్తకావిష్కరణ కార్యక్రమం న్యూఢిల్లీలో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి మూడేళ్ల విజయవంతంగా ఎలా నిర్వహించారో వివరిస్తూ పుస్తకాన్ని ఉద్యాన వర్సిటీ ప్రచురించింది. జాతీయ స్థాయిలో ఢిల్లీలో వ్యవసాయ విశ్వవిద్యాలయాల ఉప కులపతులు, ఐసీఏఆర్, జాతీయ సంస్థల సంచాలకుల సదస్సు 26, 27 తేదీల్లో జరిగింది. ఈ సందర్భంగా భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి సంచాలకులు డాక్టర్ హిమాన్ష్ పాఠక్ చేతుల మీదుగా పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఇలాంటి కార్యక్రమాలు ద్వారా గ్రామాల్లో ఉద్యాన పంటల్లో నూతన విధానాలను ప్రోత్సహించడం, గ్రామీణ విద్యార్థులను ఉద్యాన విద్య వైపు ఆకర్షించడం, రైతు భరోసా కేంద్రాలు, అంగన్‌వాడీలు, పాఠశాలల్లో పండ్ల మొక్కల పెంపకం, పెరటి తోటల పెంపకం వంటి కార్యక్రమాలు చేపట్టడానికి అవకాశం కలుగుతుందని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ఉత్తమ ఫలితాలనిచ్చిందని వీసీ జానకీరామ్ చెప్పారు. రైతుల అనుభవాలను, ఇతరుల దగ్గర సలహాలు తీసుకుని కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక గ్రామీణ అభివృద్ధి కార్యక్రమం ఉన్నత భారత్ అభియాన్‌ను సమన్వయం చేసి, మరిన్ని కార్యక్రమాలు గ్రామాల్లో చేపడతామన్నారు. ఈ వివరాలను వర్సిటీ అధికారులు బుధవారం సాయంత్రం మీడియాకు తెలిపారు.

వైఎస్సార్ సీపీ డాక్టర్స్ సెల్ జిల్లా అధ్యక్షులుగా సత్యవేదం

ఏలూరు టౌన్: వైఎస్సార్ సీపీ ఏలూరు జిల్లా డాక్టర్స్ సెల్ అధ్యక్షులుగా డాక్టర్ ఎ.సత్యవేదంను నియమిస్తూ వైఎస్సార్ సీపీ ఏలూరు జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. వైఎస్సార్ సీపీ ఏలూరు నగర కమిటీలో నూతనంగా ఉప్పాల ఆంజనేయులు, జంగం నారాయణను నియమించారు. అదేవిధంగా ఏలూరు నగర బీసీ సెల్‌లో ఘంటశాల వెంకటరమణ, కాటూరి లక్ష్మీమాధవరావు, పిల్లంగోళ్ళ సత్యదేవ్‌ను నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు వివరాలను ఏలూరు నగర అధ్యక్షులు, ఇడా చైర్మన్ బొద్దాని శ్రీనివాస్ బుధవారం పత్రికలకు విడుదల చేశారు.

1 నుంచి ఎంఎస్ఎంఈ సర్వే

ఏలూరు (మెట్రో): చిన్న, మధ్యతరహా పరిశ్రమల పనితీరును మెరుగుపరచి డేటా బేస్ అభివృద్ధి పరిచేందుకు మార్చి 1 నుంచి 20వ తేదీ వరకు సపోర్ట్ మొబైల్ యాప్‌తో జిల్లా వ్యాప్తంగా సర్వే నిర్వహిస్తామని జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఆదిశేషు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడలోని ఏపీ ఎంఎస్ ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సీఈఓ ఆదేశాలతో చేపట్టిన ఈ సర్వే కోసం నియమించిన బృందానికి ఎంఎస్ఎంఈ అసోసియేషన్లు, ఇతర పరిశ్రమల అసోసియేషన్లు వర్తక వాణిజ్య సంఘాలు సర్వేకు అవసరమైన వివరాలు అందించి సహకరించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, పట్టణ ప్రాంతాల్లో వార్డు సెక్రటరీలు ఈ సర్వే చేస్తారన్నారు. ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, అదనపు డెవలప్‌మెంట్ కమీషనర్ల ద్వారా ఈ సర్వే పురోగతిని జిల్లా పరిశ్రమల కేంద్రం జిల్లా కలెక్టర్ వారి ఆధ్వర్యంలో పర్యవేక్షిస్తుందని పేర్కొన్నారు.

టెట్‌కు 679 మంది హాజరు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): జిల్లాలో టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) పరీక్షలు ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయి. రెండో రోజు బుధవారం జరిగిన పరీక్షలకు మొత్తం 679 మంది హాజరయ్యారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ నిర్వహించిన ఈ పరీక్షకు 366 మందికి 340 మంది హాజరు కాగా, 26 మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించిన పరీక్షకు 367 మందికి 339 మంది హాజరు కాగా, 28 మంది గైర్హాజరయ్యారు.

పశ్చిమగోదావరి జిల్లాలో 182 మంది హాజరు

భీమవరం: భీమవరంలోని డీఎన్నార్ కళాశాలలో బుధవారం నిర్వహించిన ఏపీ టెట్ పరీక్షకు 23 మంది గైర్హాజరయ్యారని జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.వెంకటరమణ చెప్పారు. మూడు షిఫ్టుల్లో జరిగిన ఈ పరీక్షకు 205 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 182 మంది హాజరయ్యారన్నారు. ఏవిధమైన మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని పరీక్ష ప్రశాంతంగా జరిగిందని డీఈఓ తెలిపారు.

క్లుప్తంగా

ట్రిపుల్ ఐటీలో జాతీయ సైన్స్ దినోత్సవం



మాట్లాడుతున్న డైరెక్టర్ ఆచార్య ఎం.చంద్రశేఖర్

నూజివీడు: పట్టణంలోని ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం స్టూడెంట్ డెవలప్‌మెంట్ అండ్ క్యాంపస్ యాక్టివిటీ సెల్ ఆధ్వర్యంలో పీయూసీ విద్యార్థులకు ఎక్స్‌పో ఈవెంట్‌ను నిర్వహించింది. సృజనాత్మకమైన ఆవిష్కరణలే లక్ష్యంగా ఈ ఈవెంట్‌ను నిర్వహించారు. పీయూసీకు చెందిన 20 మంది విద్యార్థులు భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, జీవశాస్త్రం, ఇంజినీరింగ్, పర్యావరణ శాస్త్రం వంటి వివిధ విభాగాలలో విస్తృతమైన సైన్స్ ప్రాజెక్ట్‌లు, ప్రయోగాలు, ఆవిష్కరణలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డైరెక్టర్ ఆచార్య ఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు పరిశోధనలపై ఆసక్తి కనబరిచి నూతన ఆవిష్కరణలు చేయాలన్నారు. అనంతరం విజేతలకు అభినందించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌డీసీఏసీ ఇన్‌చార్జ్ వి.రాము పాల్గొన్నారు.

యువతిని మోసగించిన వైద్యుడి అరెస్ట్

ఏలూరు టౌన్: ఏలూరు నగరానికి చెందిన ఒక యువతిని వివాహం చేసుకుంటానని నమ్మించి, గర్భవతిని చేసి, మోసం చేసిన ఒక వైద్యుడిని ఏలూరు టూటౌన్ పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. తన తల్లికి అనారోగ్యంగా ఉండడంతో యువతి కొంతకాలం క్రితం ఏలూరు వంగాయగూడెంలోని క్యాన్సర్ ఆస్పత్రికి వైద్యం కోసం తీసుకువెళ్లింది. ఆ ఆస్పత్రిలో వైద్యుడిగా పని చేస్తున్న డాక్టర్ కారంపూడి చంద్రశేఖర్ ఆ యువతితో పరిచయం పెంచుకున్నాడు. ప్రేమిస్తున్నాననీ, వివాహం చేసుకుంటానని నమ్మించాడు. యువతిని మాయమాటలతో లోబర్చుకుని గర్భవతిని చేశాడు. యువతి గర్భవతి అని తెలుసుకున్న అనంతరం ఏలూరు ఆర్‌ఆర్‌పేటలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో ఆమెకు అబార్షన్ చేయించాడు. కానీ ఎంతకాలానికీ పెళ్లి చేసుకోకుండా కాలయాపన చేస్తూ వచ్చారు. పెళ్ళి ఎప్పుడు చేసుకుందాం? అని అడిగితే యువతిని బెదిరిస్తూ వచ్చారు. మోసపోయానని గ్రహించిన యువతి ఏలూరు టూటౌన్ పోలీసులను ఆశ్రయించింది.

బీసీలకు అగ్రతాంబూలం

- మూడు నియోజకవర్గాల్లో వైఎస్సార్ సీపీ ఎన్నికల పరిశీలకులుగా బీసీలకే ప్రాధాన్యం
- బీసీల్లో వెల్లివిరుస్తున్న సంతోషాలు



సమావేశంలో హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్న బీసీ సంఘాల నాయకులు (ఫైల్)

ఏలూరు (టూటౌన్) : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మరోసారి బీసీల పక్షపాతిగా నిరూపించుకున్నారంటూ జిల్లాలోని బీసీ సామాజిక వర్గానికి చెందిన నాయకులు, ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఏలూరు పార్లమెంటు స్థానాన్ని బీసీ యువనాయకుడు, మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు కుమారుడు కారుమూరి సునీల్ కుమార్‌కు కేటాయించిన సంగతి విదితమే. తాజాగా నియోజకవర్గాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకుల నియామకాలలో సైతం బీసీలకు సీఎం వైఎస్ జగన్ పెద్ద పీట వేశారు.ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గానికి వైఎస్సార్ సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఘంటా ప్రసాదరావు, దెందులూరు నియోజకవర్గానికి టీటీడీ బోర్డు సభ్యులు నెరుసు నాగ సత్యం, చింతలపూడి నియోజకవర్గానికి మురుగుడు సూర్యనారాయణలను నియమించారు. ఏలూరు పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో మూడు స్థానాల్లో బీసీలకు ఇవ్వడం పట్ల ఏలూరు జిల్లాలోని బీసీలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

గతంలో గౌరవం దక్కలేదు

రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ బీసీలకు ఇంతటి గౌరవం దక్కలేదని బీసీ సంఘాల నాయకులు చెబుతున్నారు. బీసీలంటే కేవలం ఎన్నికల్లో ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుని వదిలేశారే తప్ప పదవులు, నామినేటెడ్ పోస్టులు కేటాయింపుల్లో మొండి చేయి చూపేవారని గుర్తు చేశారు. గత పాలకులకు భిన్నంగా ప్రస్తుత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ బీసీలకే మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారని గుర్తు చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో బీసీలంతా వైఎస్సార్ సీపీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు.

సీఎంగా వైఎస్ జగన్‌కు రెండోసారి పట్టం కట్టాలి

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇంత గొప్పగా బీసీలకు ప్రాధాన్యత,గౌరవం కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను రెండో సారి ముఖ్యమంత్రి పీఠంపై కూర్చుబెట్టాల్సిన అవసరం ఉందని బీసీ సంఘాల నేతలు గుర్తు చేస్తున్నారు. దీని కోసం ప్రతి బీసీ రేపు జరగబోయే ఎన్నికల్లో స్టార్ క్యాంపెయినర్‌గా పని చేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థుల విజయానికి కంకణం కట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని బీసీ సంఘాల నాయకులు అభిప్రాయపడుతున్నారు.

బీసీలకు గౌరవం



రాష్ట్రంలోని బీసీలకు ఎన్నడూ ఇంతటి గౌరవం, ప్రాధాన్యత దక్కలేదు. అట్టడుగున ఉన్న బీసీలకు రాజ్యాధికారం కల్పించే దిశగా ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ నిరంతరం కృషి చేయడం అభినందనీయం. ఇప్పటికే చట్ట సభల్లో, నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ వస్తున్న సీఎం వైఎస్ జగన్ తాజాగా పార్టీ పదవుల్లోనూ బీసీలకు అగ్రతాంబూలం ఇవ్వడం గొప్ప విషయం.

– ఘంటా ప్రసాదరావు, ఏలూరు నియోజకవర్గ పరిశీలకుడు

సాధారణ వ్యక్తులకు అసాధారణ పదవులు



వైఎస్సార్ సీపీ ప్రభుత్వం లో సాధారణ వ్యక్తులను సైతం గుర్తింపు నిచ్చి అందలం ఎక్కిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుంది. బీసీలంటే బ్యాక్ వర్డ్ క్లాస్ కాదని, బ్యాక్ బోన్ అని నిరూపించిన ఏకైక వ్యక్తి వైఎస్ జగన్. వచ్చే ఎన్నికల్లో బీసీలంతా ఏకతాటిపైకి వచ్చి మళ్లీ సీఎంగా వైఎస్ జగన్‌ను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

– నెరుసు నాగ సత్యం, దెందులూరు నియోజకవర్గ పరిశీలకుడు

సీఎం వైఎస్ జగన్‌కు ధన్యవాదాలు



బీసీలకు సముచిత గౌరవం, ప్రాధాన్యత, అవకాశాలు కల్పిస్తున్న సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు. జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలను అన్ని విధాలుగా ఆదుకుంటున్న వ్యక్తి సీఎం వైఎస్ జగన్. బీసీల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పొరేషన్‌లు ఏర్పాటు చేయడం సీఎం వైఎస్ జగన్‌కు బీసీలపై ఉన్న ప్రేమానురాగాలకు నిదర్శనంగా నిలుస్తుంది.

– మరుగుడు సూర్యనారాయణ, చింతలపూడి నియోజకవర్గ పరిశీలకుడు

క్యాన్సర్ బాధిత చిన్నారికి భరోసా



పాప ఆరోగ్య పరిస్థితిని మంత్రి వనితకు వివరిస్తున్న రాజు

ద్వారకాతిరుమల : రెక్కాడితేగాని డొక్కాడని ఆ కుటుంబానికి పెద్ద కష్టమే వచ్చింది. బుడిబుడి అడుగులు వేస్తూ అల్లారుముద్దుగా కళ్ల ముందు తిరగాల్సిన చిన్నారికి క్యాన్సర్ మహమ్మారి సోకింది. వైద్యం చేయించే స్థోమత లేని ఆ చిన్నారి కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడింది. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర హోం శాఖ మంత్రి తానేటి వనిత చలించిపోయి వెంటనే ఆ పాప కుటుంబాన్ని పిలిపించి, నేనున్నానని ధైర్యం చెప్పి, పాప వైద్యానికి చర్యలు చేపట్టాలని సీఎంఓ అధికారులను కోరారు. మండలంలోని గుణ్ణంపల్లి పంచాయితీ, మహదేవపురం గ్రామానికి చెందిన కన్నూరి రాజు, భవానీ దంపతులు కూలీనాలి చేసుకుంటూ జీవిస్తున్నారు. వీరికి ఇద్దరు సంతానం. పాప వినూజ్ఞకు 3 ఏళ్ల వయస్సు కాగా, బాబు వియాన్‌కు ఏడాదిన్నర వయస్సు ఉంది. ఇదిలా ఉంటే 3 రోజుల క్రితం పాప వినూజ్ఞకు కంటి సమస్య ఏర్పడటంతో తల్లిదండ్రులు ఏలూరులోని ఒక ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్లు పాపకు రెటినో బ్లాస్టిమా క్యాన్సర్ అని తేల్చి చెప్పారు. అయితే సమస్య నిర్ధారణతో పాటు వైద్యానికి ఎక్కువ ఖర్చు అవుతుందన్నారు. అలాగే బాబు వియాన్‌కు కూడా వైద్య పరీక్షలు చేయాలన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు పాప పరిస్థితిని మంత్రి వనితకు తెలిపారు. దాంతో చలించిపోయిన ఆమె బుధవారం వెంకటకృష్ణాపురంలో పర్యటించిన సమయంలో బాధిత కుటుంబాన్ని పిలిపించి, మాట్లాడారు. అలాగే పాప ఆరోగ్య పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. వెంటనే వైద్యానికి చర్యలు చేపట్టాలని సీఎంఓ కార్యాలయ అధికారులను కోరారు. అనంతరం బాధిత కుటుంబానికి నేనున్నానని భరోసా కల్పించారు.

సీఎం జగన్‌కే ఓట్లు అడిగే హక్కు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ కోటగిరి శ్రీధర్‌బాబు

చింతలపూడి: రాష్ట్రంలో ఓట్లు అడిగే హక్కు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే ఉందని ఏలూరు పార్లమెంట్ సభ్యులు కోటగిరి శ్రీధర్ బాబు అన్నారు. చింతలపూడిలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కేంద్ర పార్టీ కార్యాలయాన్ని బుధవారం కోటగిరి శ్రీధర్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని చెప్పారు. నవరత్నాలతో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందన్నారు. నియోజకవర్గ సమన్వయకర్త కంభం విజయరాజు మాట్లాడుతూ నవరత్నాలను ప్రతి గ్రామంలోనూ విస్తృతంగా ప్రచారం చేయాలని కార్యకర్తలను కోరారు. ప్రతి కార్యకర్త జగన్ కోసం సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు.వచ్చే ఎన్నికల్లో ఏలూరు ఎంపీ అభ్యర్థి సునీల్ కుమార్ యాదవ్, అసెంబ్లీ అభ్యర్థినైన తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్‌పర్సన్ జగ్గవరపు జానకిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు ఎం.నీరజా సుధాకర్, ఎంపీపీ బి.రాంబాబు నాయక్, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్ జ్ఞానారెడ్డి, మాజీ ఏఎంసీ ఛైర్మన్‌లు మేడవరపు అశోక్‌బాబు, మందలపు సాయిబాబు, బొడ్డు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గోడ కూలి ఐదేళ్ల చిన్నారి మృతి



విజయలక్ష్మి మృతదేహం

తణుకు : రోడ్డుపై నడిచి నడిచి వెళుతుండగా అకస్మాత్తుగా గోడ కూలిన ఘనటలో ఐదేళ్ల చిన్నారి మృతి చెందిన ఘటన తణుకులో చోటు చేసుకుంది. మంగళవారం సాయంత్రం జరిగిన ఈ ఘటనలో ఇరగవరం మండలం పేకేరు గ్రామానికి చెందిన చిక్కా విజయలక్ష్మి (5) మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పేకేరు గ్రామానికి చెందిన చిక్కా నరసింహారావు, వేణి దంపతుల ఏకైక కుమార్తె విజయలక్ష్మి. ఇటీవల నరసింహారావు అనారోగ్యం కారణంగా కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో చిన్నారి విజయలక్ష్మికి ఆరోగ్యం బాగాలేకపోవడంతో సోమవారం తణుకులోని ప్రైవేటు ఆసుపత్రికి తల్లి తీసుకువచ్చారు. సాయంత్రం కావడంతో పట్టణంలోని 19వ వార్డులో బలిజేపల్లివారి వీధిలో నివాసం ఉంటున్న బంధువుల ఇంట్లో ఉండిపోయారు. మరుసటి రోజు మంగళవారం సాయంత్రం ఇంటికి వెళ్లే క్రమంలో ఆటో ఎక్కేందుకు మెయిన్‌రోడ్డుపైకి నడిచి వెళుతుండగా రోడ్డు పక్కనే శిథిలావస్థకు చేరిన గోడ అకస్మాత్తుగా కూలిపోయింది. ఈ ఘటనలో చిన్నారి విజయలక్ష్మి తీవ్రంగా గాయపడింది. గాయపడిన చిన్నారికి చికిత్స నిమిత్తం తణుకులోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే లోపు మృతి చెందింది. తణుకు మున్సిపల్ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థల యజమాని పెరవలి మండలం గుడిమెట్ల రమాదేవిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ నాగరాజు తెలిపారు.

శ్రీవారి శోభను మరింత పెంచేలా అభివృద్ధి

- త్వరలో ఆలయం చుట్టూ మాడ వీధుల నిర్మాణం
- డిప్యూటీ సీఎం, దేవదాయశాఖ మంత్రి కొట్టు వెల్లడి



అభివృద్ధి పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రులు కొట్టు సత్యనారాయణ, తానేటి వనిత

ద్వారకాతిరుమల: శ్రీవారి శోభను మరింత పెంచేలా క్షేత్రంలో అభివృద్ధి పనులు చేస్తున్నట్టు డిప్యూటీ సీఎం, రాష్ట్ర దేవదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ వెల్లడించారు. శ్రీవారి కొండపైన రూ.16.70 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ, రాష్ట్ర హోం శాఖ మంత్రి తానేటి వనితలు ధర్మ అప్పారాయ నిలయంపై రూ.10 కోట్ల వ్యయంతో రెండవ అంతస్తులో సూట్ రూముల నిర్మాణానికి, అలాగే పార్కింగ్ ప్రాంతంలో రూ. 6.30 కోట్ల వ్యయంతో రిటైనింగ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. స్వామివారి నిత్య కల్యాణ మండపం పక్కన ఒక దాత రూ.40 లక్షలతో నిర్మించిన సహస్ర దీపాలంకరణ సేవ మండపాన్ని ప్రారంభించారు. అనంతరం ఆలయ ఈఓ వేండ్ర త్రినాధరావు, ఈఈ డీవీ భాస్కర్‌లు అభివృద్ధి పనులకు సంబంధించిన ప్లాన్‌లను చూపించి, మంత్రులకు వాటిని వివరించారు. దర్శనానంతరం మంత్రి కొట్టు, హోం శాఖ మంత్రి వనితతో కలిసి మీడియాతో మాట్లాడారు. మాస్టర్ ప్లాన్‌కు అనుగుణంగా తిరుమల తిరుపతి తరహాలో ఇక్కడ ఆలయం చుట్టూ మాడవీధులు నిర్మించనున్నట్టు తెలిపారు. ఆ మాడవీధుల్లో ఎటువెళ్లినా భక్తులకు ప్రసాదాలు అందేలా కౌంటర్లు ఏర్పాటు చేస్తామన్నారు. త్వరలో అగ్రిమెంట్ల ప్రక్రియను పూర్తవుతుందని, ఆ తర్వాత మాడవీధుల నిర్మాణానికి టెండర్ ప్రక్రియ మొదలవుతుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ చెలికాని రాజబాబు, జెడ్పీటీసీ సభ్యుడు చిగురుపల్లి శామ్యూల్, ఆలయ అనువంశిక ధర్మకర్త ఎస్వీ నివృతరావు, ట్రస్టుబోర్డు సభ్యులు పెద్దిరెడ్డి పద్మజ్యోతి, మానుకొండ సుబ్బారావు, ఆచంట అనసూయ, తానంకి గంగరాజు, వాసే రామకృష్ణ, నూకల అమ్మాజీ పాల్గొన్నారు.

ఏలూరు నగరపాలక సంస్థ

ఆర్.ఓ.సి.నెం.R4273/2023/a1 తేది: 23.02.202

బహిరంగవేలము నోటీసు

ఏలూరు నగరపాలక సంస్థలో విలీనము కాబడిన వోడిమెక్క గ్రామ పంచాయితీ నందు గల గవల్ల కోనేరు (చెరువు)ను మూడు(3) సంవత్సరముల కాలమునకు బహిరంగవేలము ద్వారా లీజుకు ఇచ్చుటకు గాను ది.05.03.2024 తేదిన ఉదయం 11.00 గం.లకు ఏలూరు నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణ యందు బహిరంగవేలము నిర్వహించుటకు నోటీసు జారీచేయబడినది.

క్ర.నెం	వివరము	చెరువు పేరు	మొత్తము చెరువు	డిపాజిట్ మొత్తము	సాల్వెన్సీ
1	వోడిమెక్క గ్రామ పంచాయితి	గవల్ల కోనేరు (చెరువు)	1	50,000/-	రూ.9,00,000/-

ఇతర వివరములకు ఆఫీసు పని వేళలలో అడిగి తెలుసుకొనగలరు. సంప్రదించవలసిన ఫోన్ నెం.9849907144

కమీషనర్,
నగరపాలక సంస్థ, ఏలూరు

వైఎస్సార్‌సీపీలోకి చేరికలు



అంకాలగూడెంలో వైఎస్సార్‌సీపీలో చేరిన వారికి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బాలరాజు

కొయ్యలగూడెం: నిజం తెలుసుకున్న యువత జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయగలరని విశ్వసిస్తూ ఇతర పార్టీల నుంచి వైఎస్సార్‌సీపీలోకి క్యూ కడుతున్నారని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పేర్కొన్నారు. బోడిగూడెం పంచాయతీ నాయకుడు చిటికెన శ్రీనివాస్ తన అనుచరులతో కలిసి అంకాలగూడెంలో బుధవారం వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి బాలరాజు, ఆయన సతీమణి తెల్లం రాజ్యలక్ష్మి వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానించారు. ప్రజలే పొత్తుగా భావించి వైఎస్సార్ సీపీ వచ్చే ఎన్నికలలో పోటీ చేస్తోందని అపనమ్మకాలతో అంట కాగుతున్న టీడీపీ, జనసేనల బండారం బయటపడడంతో ప్రజాస్వామ్య విలువలు కలిగిన నాయకులు ఆయా పార్టీలలో ఇమడలేక పోతున్నారన్నారు. అనంతరం అనివార్య కారణాల వల్ల పార్టీకి దూరంగా ఉంటున్న వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టా శ్రీనివాస్ నివాసానికి వెళ్లి పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించమని కోరారు. ఏఎంసీ వైస్ ఛైర్మన్ తాడిగడప రామకృష్ణ, అగ్రికల్చర్ అడ్వయిజరీ కమిటీ బోర్డు ఛైర్మన్ ఘంటా రాంబాబు, ఎంపీటీసీ సభ్యుడు ఘంటా శ్రీను, ఏలేటి చంద్రం, మద్దిపాటి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

పట్టిసం ఏర్పాట్లపై సమీక్ష



పట్టిసం ఉత్సవాలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జేసీ లావణ్యవేణి

పోలవరం రూరల్: పట్టిసం మహాశివరాత్రి ఉత్సవాలకు వచ్చే భక్తులకు చేసే ఏర్పాట్లను అధికార యంత్రాంగం సమన్వయంతో పక్కాగా ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి అధికారులను ఆదేశించారు. పోలవరం మండలం పట్టిసం శివక్షేత్రం వద్ద ఉత్సవ ఏర్పాట్లపై రెండవ దఫా సమావేశం జిల్లా స్థాయి అధికారులతో బుధవారం నిర్వహించారు. ఉత్సవ కమిటీ ఛైర్మన్, జంగారెడ్డిగూడెం ఆర్డీవో అద్దయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జేసీ లావణ్యవేణి మాట్లాడుతూ ఈ నెల 8వ తేదీ మహాశివరాత్రి సందర్భంగా మూడు రోజుల పాటు ఇసుక తిన్నెలపై జరిగే ఈ ఉత్సవాలకు సుమారు 2 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అందుకు తగిన రీతిలో ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తులు క్యూలైన్‌లలో ఎక్కువ సేపు నిలబడకుండా దైవదర్శనం చేసుకుని వచ్చే విధంగా తగిన ఏర్పాట్లు చేయాలని దేవస్థానం అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు వారు చేపట్టే పనులను ఈ నెల 4 నాటికి పూర్తి చేయాలన్నారు. స్పీడ్ బోట్లతో గోదావరి నదిలో హెచ్చరికలు చేస్తూ పోలీస్ పెట్రోలింగ్ చేపట్టాలన్నారు. ఇసుక తిన్నెలపై రాత్రి భక్తులు జాగారం చేస్తారన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతరం విద్యుత్‌సరఫరా చేయాలన్నారు. అనంతరం ఉత్సవాలకు సంబంధించి గోడపత్రికను జేసీ ఆవిష్కరించారు. అనంతరం స్వామి వారిని దర్శించుకుని క్యూలైన్‌లను పరిశీలించారు. డీపీఓ తూతిక శ్రీనివాస విశ్వనాథ్, డీఎస్పీ ఎస్.సురేష్‌కుమార్ రెడ్డి, రవాణాశాఖ ఉప కమిషనర్ ఎస్.శాంతకుమారి, దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ రంగారావు పాల్గొన్నారు.

ది.జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి., ప.గో.జిల్లా ఏలూరు
బ్రాంచి: తాడేపల్లిగూడెం బజారు, తణుకు రోడ్డు-534102

బహిరంగ వేలం ప్రకటన

పశ్చిమ గోదావరి జిల్లా,తాడేపల్లిగూడెం మండలం, తాడేపల్లిగూడెం గ్రామములో గల డి.సి.సి బ్యాంకు బ్రాంచి తాడేపల్లిగూడెం బజారు ఆఫీసునందు ఈ దిగువ తెలిపిన బకాయి బాకీదారులు సదరు బ్యాంకులోని లోను తీసుకుని తిరిగి చెల్లించకపోవుట వలన వీరు బ్యాంక్‌కు తనఖా పెట్టబడిన స్థిరాస్తులను ఈదిగువ తెల్పిన తేదిలలో డిప్యూటి రిజిస్ట్రార్/ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ,జిల్లా సహకార కేంద్ర బ్యాంకు,ఏలూరు వారి ఉత్తర్వులు ప్రకారము ది.06.03.2024వ తేది బుధవారం ది.07.03.2024వ తేది గురువారం రోజున జిల్లా సహకార కేంద్ర బ్యాంకు, ఏలూరు మేనేజర్ డి.సి.సి బ్యాంకు/సేల్ ఆఫీసర్ వారిచే డి.సి.సి. బ్యాంకు బ్రాంచి, తాడేపల్లిగూడెం బజారు ఆఫీసు భవనము నందు ఈ దిగువ తేదిలలో బహిరంగముగా వేలము వేయబడును. కావున ఆసక్తి గల వారు వేలము పాటలో పాల్గొనవచ్చును.

వ.నెం.	ఇ.పి.నెం.	బకాయి బాకీదారు పేరు	ఆస్తి ఉన్న గ్రామం	సర్వే నెం.	విస్తీర్ణం (యం.సెం)	సరిహద్దులు	చెల్లించవలసిన మొత్తం రూపాయలు	వేలం వేయు తేది, సమయం, స్థలము
1.	509/22-23	దింటాడ సుందరరావు S/o శ్రీనివాసరావు	పెంటపాడు గ్రామం పెంటపాడు మండలం	RCC building in R.S.No.47/12 with Door No.12-25/2 & 12-52/3	678.80 Sq.Yds	కలవు	రూ.3,50,263/- (+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.06-03-2024 ఉ.10.30లకు, తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు
2.	71/22-23 70/22-23	షేక్ బాజీ S/o మీరా సాహెబ్	వీరవరం ఈస్ట్ గ్రామం నల్లజర్ల మండలం	Tailed House & Site in R.S.No.218 with Door No.2-106	194 Sq.Yds	కలవు	రూ.2,45,710/- (+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.06-03-2024 ఉ.11.30లకు, తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు
3.	84/22-23 85/22-23 86/22-23 87/22-23 88/22-23	కులడి వెంకట గంగా శ్రీదేవి W/o వెంకటరత్నం	పైడిపాక గ్రామం పోలవరం మండలం	RCC building in R.S.No.635/4A with Door No.9-14	239 Sq.Yds	కలవు	రూ.15,47,804/- (+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.06-03-2024 మ.12.30లకు, తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు
4.	06/23-24 257/19-20 355/19-20	కొమ్మిన మంగయ్య S/o నాగేశ్వరరావు	పోతవరం గ్రామం నల్లజర్ల మండలం	RCC building in R.S.No.278	252 Sq.Yds	కలవు	రూ.8,87,012/- (+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.06-03-2024 మ.01.30లకు, తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు
5.	07/23-24	కొత్తపల్లి రవికిషోర్ S/o ధనరావు	ప్రకాశరావు పాలెం గ్రామం నల్లజర్ల మండలం	Rekula Shed in R.S.No.243/5 with D.No.2-117	242 Sq.Yds	కలవు	రూ.4,06,517/- (+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.06-03-2024 మ.02.30లకు, తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు
6.	42/22-23 44/22-23 48/22-23	కోట లక్ష్మి W/o కొండలరావు	అనంతపల్లి గ్రామం నల్లజర్ల మండలం	R.S.No.736 R.S.No.737/1 Total	Ac. 0.50 Ac. 0.67 Ac.1.17cts	కలవు	రూ.11,54,577/- (+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.06-03-2024 మ.03.00లకు, తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు
7.	65/21-22	తాడిగడప గంగ రాజు S/o వెంకటరావు	చినవెల్లిమిల్లి గ్రామం నల్లజర్ల మండలం	RCC Residential Building in D.No.8-102	242 Sq.Yds	కలవు	రూ.1,80,529/- (+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.06-03-2024 మ.03.30లకు, తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు
8.	187/21-22	తొంటా ధనలక్ష్మి W/o శ్రీనివాస్	అచ్చన్నపాలెం గ్రామం నల్లజర్ల మండలం	Open Site in R.S.No.323-3B	145 Sq.Yds	కలవు	రూ.4,09,906/- (+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.06-03-2024 సా.04.00లకు, తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు
9.	58/21-22 47/21-22	మాదాసు నరసింహమూర్తి S/o సీతారాములు	తాడేపల్లిగూడెం గ్రామం తాడేపల్లిగూడెంమండలం	Open Residental Plot in R.S.No.362/3	150 Sq.Yds	కలవు	రూ.9,70,322/- (+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.06-03-2024 సా.04.30లకు, తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు
10.	203/21-22	లోయ గంగా భవాని W/o హనుమంతరావు	కొమ్ముగూడెం గ్రామం ద్వారకాతిరుమల మండలం	Open Plot No.25 in R.S.No.64/2A	146.35 Sq.Yds	కలవు	రూ.5,25,065/- (+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.07-03-2024 ఉ.10.30లకు, తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు
11.	56/21-22 57/21-22	వన్నెంరెడ్డి వీరాస్వామి S/o సత్యనారాయణ	గుండెపల్లి గ్రామం నల్లజర్ల మండలం	RCC Building in R.S.No.117/7A	243 Sq.Yds	కలవు	రూ.8,48,558/- (+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.07-03-2024 ఉ.11.30లకు, తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు
12.	33/23-24 32/23-24	గుండుమోగు గంగాధరరావు S/o సూర్యనారాయణ	కొమ్ముగూడెం గ్రామం ద్వారకాతిరుమల మండలం	Open Plot No. 16 in R.S.No.64/2A	143.34 Sq.Yds	కలవు	రూ.9,76,597/- (+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.07-03-2024 మ.12.30లకు, తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు
13.	443/22-23 442/22-23	మాదాసు ధనలక్ష్మి W/o నరసింహమూర్తి	కొండ్రుప్రోలు గ్రామం తాడేపల్లిగూడెం మండలం	ACC Roofed Shed in R.S.No.362/3,	150 Sq.Yds	కలవు	రూ.6,71,397/- (+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.07-03-2024 మ.01.30లకు, తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు
14.	155/22-23 154/22-23	కంకిపాటి వెంకటేశ్వరరావు S/o రామారావు	ఉంగ్రాజవరం గ్రామం ఉంగ్రాజవరం మండలం	ACC Roofed House in R.S.No.267	141 Sq.Yds	కలవు	రూ.10,05,595/- (+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.07-03-2024 మ.03.00లకు, తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు
15.	168/22-23	అది మణికంఠ S/o లక్ష్మీనారాయణ	అవపాడు గ్రామం నల్లజర్ల మండలం	223/2	145.20 Sq.Yds	కలవు	రూ.3,37,932/- (+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.07-03-2024 సా.04.00లకు, తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు

షరతులు : 1.వేలములో పాల్గొనదలచిన వారు వేలము వేయు అధికారి వద్ద రూ.10,000/-లు దరావత్తు ముందుగా చెల్లించి పాటలో పాల్గొనవలెను. 2. వేలము పాట అయిన వెంటనే హెచ్చు పాటదారుకు వేలము ఖరారు చేయబడును.సదరు సొమ్ములో 15 శాతం పాట పూర్తి అయిన వెంటనే చెల్లించవలెను. 3. మిగిలిన సొమ్ము వేలము జరిగిన తేది నుండి 15 రోజులలో పూర్తిగా చెల్లించవలెను. 4. సి.డి.ఆర్/ ఓ.యస్.డి. డి.సి.సి. బ్యాంకు ఏలూరు వారి నుండి క్రయ దస్తావేజులు సొంత ఖర్చులపై రిజిష్టరు చేయించుకొనవలెను. 5.వేలము పాట ఏ కారణము చూపకనే రద్దు పరుచుటకుగాని వాయిదా వేయుటకుగాని సేల్ ఆఫీసర్ వారికి సర్వహక్కులు ఉన్నవి. 6.వేలమునకు సంబంధించిన వివరములు సేల్ ఆఫీసర్ ద్వారా గాని,మేనేజర్ తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్, డి.సి.సి. బ్యాంకు వారి ద్వారా గాని తెలుసుకొనవచ్చును. 7.పాటదారులు ఎవరు హాజరుకాని యెడల సదరు వేలము వేయు ఆస్తులు బ్యాంకుకు దాఖలు చేయబడును. 8.బాకీదారులు తనఖా పెట్టబడిన పై స్థిరాస్తిపై సంఘమునకు గానీ మరేయితర బకాయిలున్ననూ గాని సదరు బకాయి పాట సొమ్ము నుండి వసూలు చేయబడును.

సం/- నరెడ్డి శ్రీనివాస్
సేల్ ఆఫీసర్/బ్రాంచ్ మేనేజర్, జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లి.
ఏలూరు., తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్. సెల్:9704678827

స్థలం: తాడేపల్లిగూడెం
ది.28.02.2024